VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | మంగళవారం 03-10-2023 | సంపుటి : 06 | సంచిక : 32 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## బెస్ట్ అవార్డు అందుకున్న పిల్డ్ అసిస్టెంట్ కలుకుంట నాగరాజు

### రామ్మోహన్ రెడ్డికి బెస్ట్ టీఏ అవార్డు





పెద్దకడబూరు అక్టోబరు 02 ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం కలుకుంట గ్రామానికి చెందిన పిల్డ్ అసిస్టెంట్ నాగరాజు కర్నూలులో ఉన్నత అధికారులు చేతులు మీదగా బెస్ట్ అవార్డు అందుకున్నారు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 2023 సంవత్సరానికి పెద్దకడబూరు మండలానికి చెందిన రామ్మోహన్ రెడ్డికి బెస్ట్ టీఏ అవార్డు, కల్లుకుంట గ్రామానికి చెందిన నాగరాజుకు బెస్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డును సోమవారం కర్నూలులో అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బెస్ట్ అవార్డులు అందుకొన్న రామ్మోహన్ రెడ్డి, నాగరాజులకు పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా జాతిపిత 154 వ జయంతి...



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి :- అక్టోబర్ 2 అహింస ఆయుధంగా సత్యం,ధర్మం,సైన్యంగా చెడు చూడకు,వినకు,అనకు,అను నినాదాలు నీ నాదంగా, జాతిపితగా కీర్తించిన "మహాత్మా గాంధీ"154 వ జయంతి కార్యక్రమాన్ని ఎస్ టి యు ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ నందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితులు ఎస్ టి యు ఏపీ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సన్మూర్తి, ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు మహాత్ముని అహింసా సిద్ధాంతాలను,ఆశయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్,రాష్ట్ర నాయకులు రమణ, జిల్లా నాయకులు,మౌలాలి,శివ ప్రసాద్, లక్ష్మీ రెడ్డి ,దేవేంద్ర ప్ప,నందప్ప సీపీస్ జిల్లా కన్వీనర్ చిన్నప రెడ్డి,మండల అధ్యక్షుడు భాస్కర్, మరియు ఉపాధ్యాయులు రంగనాథ్, మద్దలేటి, రాంమోహన్, పరమేష్,రామచంద్రుడు మొదలగు వారు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి దిక్సూచి లియాఫీ

.ఎమ్మిగనూరు అక్టోబర్ 2 విభారె న్యూస్.ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి లియాఫీ దిక్సూచిలా పనిచేస్తుందని లియాఫీ సీనియర్ జోనల్ నాయకులు రమేష్ రంగస్వామి,డివిజన్ నాయకులు హరినాథ్, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆర్థిక కార్యదర్శి జెకె శివరాముడు పేర్కొన్నారు. సోమవారం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో లియాఫీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదట గాంధీజీ లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని, గ్రాడ్యుటి పెంపుదలకు, ఏజెంట్ల టర్మ్ ఇన్సూరెన్స్ పెంపుదలకు నిరంతరం పోరాటం చేసిందన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# తెలుగుదేశం నేతల ఒకరోజు దీక్ష



అమరావతి,అక్టోబర్2: చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నేతలు ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. గాంధీ జయంతి రోజున సత్యమేవజయతే పేరుతో దీక్షలకు కూర్చున్నారు. సాయంత్రం వరకు జరిగినగే దీక్షల్లో అగ్రనేతలతో పాటు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో తన అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రబాబు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. చంద్రబాబు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఆయనకు సంఘీభావంగా రాజమండ్రిలోనే ఉన్న ఆయన సతీమణి నారా భువనేశ్వరి దీక్షబూనారు. సత్యమేవ జయతే పేరుతో తలపెట్టిన నిరహార దీక్షకు వెళ్ళే ముందు గాంధీ విగ్రహానికి నారా భువనేశ్వరి పూలమాల వేసి నివాళి అర్పించారు. మంగళగిరిలో ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. వీరి దీక్షలకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు దీక్షలు చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్షలు కొనసాగాయి. ఇందులో భాగంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా

### జైలులో బాబు..బయట భువనేశ్వరి
### ఢిల్లీలో లోకేశ్‌తో పాటు ఎంపిల నిరాహారదీక్ష
### జిల్లాల్లో దీక్షలు చేపట్టిన టిడిపి నేతలు



లోకేశ్ ఢిల్లీలో ఒక రోజు నిరాహార దీక్షను మొదలుపెట్టారు. రాజమండ్రి జైలులో చంద్రబాబు, బయట నారా భువనేశ్వరిలు చేపట్టిన దీక్షలకు మద్దతుగా ఢిల్లీలో యువనేత నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు వెళ్లే ముందు స్వాతంత్ర్య సమరయోధుడు, దివంగత ప్రధాన మంత్రి లాల్ బహూర్ శాస్త్రి జయంతి సందర్భం గా ఆ మహనీయునికి నివాళి అర్పిం చారు. లాల్ బహదూర్ శాస్త్రి.. నిష్కళ ంక, నిస్వార్థ ప్రజాసేవకులు అని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి పాటుపడ తామని నారా లోకేశ్ అన్నారు. టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ నివాసంలో లోకేశ్ దీక్షకు మద్దతు తెలిపేందుకు టీడీపీ నేతలు, కార్యకర్త లు తరలి వచ్చారు. దీక్షలో టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర కుమార్, కేశినేని నాని, రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. సత్యమేవ జయతే దీక్షలో భాగంగా మాజీ మంత్రి పరిటాల సునీత నిరసన దీక్ష చేపట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ అనంతపురం సిండికేట్ నగర్‌లో సునీత దీక్షకు దిగారు. ఈ సందర్భం గా సునీత మాట్లాడుతూ... న్యాయం జైల్లో ఉందని.. అన్యాయం యధేచ్ఛ గా బయట తిరుగుతోందని విమర్శించారు. లక్ష కోట్లు అవినీతి చేసి పదేళ్లుగా బెయిల్ పై తిరుగుతున్న వ్యక్తి జగన్ అని అన్నారు. ఏ తప్పు చేయకున్నా జైలులో చంద్రబాబును హింసి స్తున్నారని మండిపడ్డారు. బాబాయ్‌ను హత్య చేసిన వ్యక్తిని సీబీఐ అరెస్టు చేయలేకపోయిం దన్నారు. ఒక వ్యక్తి అవినీతి చేసి బయట తిరుగుతున్నాడు.. ఇంకో వ్యక్తి బాబాయ్‌ను చంపి తప్పించుకుంటున్నారని వ్యాఖ్యలు చేశారు. గతంలో చంద్రబాబు వ్యవస్థల్ని మేనేజ్ చేశారని అన్నారని.. ఇప్పుడు వ్యవస్థలను ఎవరు మేనేజ్ చేస్తున్నారు.. ప్రజలే అర్థం చేసుకోవాలి అని పరిటాల సునీత పేర్కొన్నారు.

# దోపిడీ చేసి జైలుకెళ్లి దీక్షలా

### టిడిపి నేతల తీరుపై మండిపడ్డ సజ్జల

అమరావతి,అక్టోబర్ 2: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చిగా దోపిడీ చేసి జైలుకు వెళ్లారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. బలమైన సాక్ష్యాలు ఉండడంతో కోర్టు నమ్మి రిమాండ్ విధించిందని, నిస్సిగ్గుగా గాంధీ జయంతి రోజున బాబు నిరాహార దీక్ష చేస్తానంటున్నారని, మండిపడ్డారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రజల కోసం ఏదైనా చేశారంటే అర్థం చేసుకోవచ్చని, కోర్టు నిజాలు నమ్మి రిమాండ్‌కు పంపితే నిరాహార దీక్షం చేయమేంటని సజ్జల ప్రశ్నించారు. ఎపిలో ఏం జరుగుతుందో ప్రజలు గమనించాలని సూచించారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి నిశబ్ధ విప్లవాన్ని తీసుకొచ్చారని ప్రశంసించారు. కారల్ మార్క్స్, మహాత్మ గాంధీ స్ఫూర్తితో సిఎం జగన్ ముందుకు వెళ్తున్నారని రామకృష్ణారెడ్డి తెలిపారు. మార్క్స్, గాంధీ సిద్ధాంతాలు చదివి సీఎం జగన్ పాలన చేస్తున్నారని అదే స్ఫూర్తితో సిఎం జగన్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. సిఎం జగన్ ఆంధ్రప్రదేశ్ లో కింది స్థాయి నుంచి మార్పులు తీసుకుని వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దానిలో భాగంగా రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నామని తెలిపారు. ఫలితాలు ఎలా ఉన్నాయో అందరికీ అర్థం అవుతున్నాయని తెలిపారు. ఆరోగ్య సురక్షా క్యాంపైన్ ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్ తయారు అవుతోందని ఆయన అన్నారు. టిడిపి చేపట్టిన 'సత్యమేవా జయతే'దీక్షపై ఆయన మండిపడ్డారు. చంద్రబాబు దోపిడీ చేసి జైలుకు వెళ్లారని బలమైన సాక్ష్యాలు ఉన్నాయని కోర్టు నమ్మి రిమాండ్ విధించిందని తెలిపారు. అయితే దోపిడీ చేసి జైలుకు వెళ్లి దీక్షలు చేయడం ఏంటని ప్రశ్నించారు.



## రాఘవుడి సేవలో చిత్రపురి మఠం పీఠాధిపతి





మంత్రాలయం, అక్టోబర్,2, (విభారే న్యూస్ ): ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థం చిత్రపురి మఠం పీఠాధిపతి శ్రీ విధ్యేంద్ర తీర్థులు సోమవారం సాయంత్రం మంత్రాలయం వచ్చారు. వారికి మఠం అధికారులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఫల,మంత్రాక్షికలు ఇచ్చి ఆశీర్వదించారు.

## ఘనంగా గాంధీ, శాస్త్రి ల జయంతి వేడుకలు. - వేల్పులగోపాల్



కోడుమూరు అక్టోబర్ 2 విభారె న్యూస్.మహాత్మగాంధీ 154 జయంతి కార్యక్రమంలో కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు షణ్ముఖఆచారి మండల ప్రధాన కార్యదర్శి శీనుదాద జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ బిజెపి నాయకులు నటరాజ్ శ్రీధర్ రాముడు సోమన్న దమోదర్ తదితరులు పాల్గొని జయంతి వేడుకను మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు గూడూరు నగరం నందు మాజి భారత ప్రధానమంత్రి భారతరత్న శ్రీలాల్ బహుదూర్ శాస్త్రి గారి 121 జయంతి వేడుకలలో పాల్గొని నివాళులు అర్పించడం జరిగిన కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పులగోపాల్ కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న బిజెపి గూడూరు నగర ఉపాధ్యక్షుడు భాస్కర్ రామాంజనేయులు హరికృష్ణ సురేష్ మధుతారక్ రాజేష్ లు పాల్గొన్నారు కర్నూలు నగరంలో స్వదేశి వస్త్రాలను వాడండి మన దేశ ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పులగోపాల్ కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాలలక్ష్మణ్ నాయుడు రవి కిరణ్ జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సాధింపు

విభారే న్యూస్ గోనెగండ్ల ప్రతినిధి అక్టోబర్ 02న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కక్ష్య సాధింపులో భాగంగా అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు మోత మోగిద్దాం కార్యక్రమంలో భాగంగా స్థానిక గోనెగండ్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం యందు 5 నిమిషాల పాటు విజిల్స్ తో మోత మోగిస్తున్న గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

# సంపాదకీయం

మంగళవారం 03-10-2023

## చిత్తశుద్ధిలేని శివపూజలేల ?

బిజెపి కూడా ఇతర పార్టీల లాగనే ఎన్నికల ముందు వరాలు కురిపించే పార్టీగా రుజువు చేసుకుంటోంది. బీహార్, కర్నాటకతో సహా గతంలో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో లాగానే తెలంగాణలో కూడా ప్రధాని మోడీ ఎన్నికల వరాలు గుప్పించారు. ఓ రకంగా ప్రజలను వెర్రివాళ్లను చేసే ప్రయత్నాలు తప్ప మరోటి కాదు. నిజానికి ప్రజల సమస్యలు తెలుసుకుని..వాటిని ముందే పరిష్కరించుకుంటూ పోతే..దాని ప్రతిష్ట పెరిగేది. ప్రజల్లో ఆదరణ దక్కేది. కానీ అలా చేయడం లేదు. తెలంగాణకు సంబంధించిన పలు సమస్యల విషయంలో పదేళ్లుగా దాటవేస్తూ వచ్చినారు. ఇది ప్రజలకు సంబంధించిన సమస్యలుగా గుర్తించినట్లుగా లేదు. కేవలం బిఆర్ఎస్‌కు సంబంధించిన డిమాండ్లుగా చూడడం వల్లనే నిర్ణయాలు తీసుకోవడంలో పదేళ్ల కాలం పట్టింది. ఈ క్రమంలో పదేళ విలువైన సమయం కాసా గడిచిపోయింది. తాజాగా పాలమూరు పర్యటనలో ప్రధాని ప్రకటించిన హామిలన్నీ ఎన్నికల హామిలుగానే చూడాలి తప్ప ప్రజలపై ప్రేమతో ప్రకటించినవిగా చూడడాని కి లేదు. ఎందుకంటే పసుపు బోర్డు, ములుగు గిరిజన వర్సిటీ డిమాండ్లు పదేళ్ల క్రితం నాటివి. ఇప్పటికే ప్రకటించివుంటే..అవి కార్యరూపం దాల్చివుంటే పసుపు రైతులకు మేలు జరిగి వుండేది. దశాబ్ద కాలంగా పసుపుబోర్డు కోసం నిజామాబాద్ రైతులు పోరాడుతున్నారు. వారు రకరకాల పోరాటాలు చేశారు. కానీ ప్రధాని మోడీ పెడచెవిన పెట్టారు. గిరిజన వర్సిటి విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్లుగా వినతులమీద వినతులు సమర్పిస్తూనే ఉంది. ఇలాంటి ముఖ్య నిర్ణయాలు ఆలస్యంగా తీసుకోవడం వల్ల మేలు జరగదు. ఎన్నికల సమయంలో ఈ నిర్ణయాలు ఇప్పటికప్పుడు అమలు కావు. ఇవి కేవలం ఎన్నికల హామిలుగానే చూడాలి. అందుకే తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేయగానే ప్రజల నుంచి పెద్దగా స్పందన రాలేదు. ఈ ప్రకటన పాలమూరులో కాకుండా నిజామాబాద్‌లో చేసివుంటే..ఆలస్యానికి గల కారాణాలు వివరించివుంటే మరోలా ఉండేది. నిజానికి గత ఎన్నికల సమయంలో నిజమాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారని బీజేపీ నేతలపై విమర్శలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో బోర్డు కోసం బాండ్ పేపర్ రాసిచ్చిన ఎంపి అర్వింద్ అది అమలు చేయించలేక పడ్డ అవస్థలు చెప్పలేం. ఈ క్రమంలో మరోసారి తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇదొక్కటే కాకుండా అనేక పథకాలను ప్రకటించారు. శంకుస్థాపనలు చేశారు. ఇవన్నీ రానున్న ఎన్నికల కోసం ప్రకటించిన తాయిలాలుగానే చూడాలి. అలా కాదని అనలేం కూడా. ప్రధాని ప్రారంభించిన పనులు చూస్తే... 13,500 కోట్లతో చేపట్టనున్న పలు రకాల అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఇందులో జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులున్నాయి. నాగ్‌పూర్- విజయవాడ ఎకనమిక్ కారిడార్ కు శంకుస్థాపన చేశారు. భారత్ పరియోజన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్- విశాఖపట్నం కారిడార్ ను జాతికి అంకితం చేశారు. ఆయిల్ అండ్ గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్టుతో పాటు హైదరాబాద్- రాయచూరు ట్రైన్ ను ప్రారంభించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన ఆరు కొత్త భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇకపోతే కరోనా వ్యాప్తి తర్వాత ప్రపంచానికి పసుపు గొప్పదనం తెలిసిందన్న కారణం చూపి..ఇప్పుడే పసుపు గొప్పదనం గుర్తించినట్లుగా ప్రధాని మోడీ పసుపుబోర్డును ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్కరకటించారు. కరోనా తరవాత పలు దేశాలలో పసుపుపై పరిశోధనలు పెరిగాయని ,దేశంలో అత్యధికంగా తెలంగాణలో పసుపు ఉత్పత్తి అవుతుందని తెలిసిందే. రాష్ట్రంలో పసుపు రైతులకు ప్రయోజనం కలుగుతుందని పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ప్రధాని మోదీ ప్రకటించారు. రైతుల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉంటుందన్నారు. ఇదే క్రమంలో తెలంగాణకు కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేస్తున్నట్లు మోదీ వెల్లడించారు. రూ.900 కోట్ల వ్యయంతో ములుగు జిల్లాలో సమ్మక్క- సారక్క గిరిజన యూనివర్సిటీ పేరుతో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాజాగా చేపట్టిన వేల కోట్ల పనులతో ఎన్నో వేల మందికి ఉపాధి దొరుకుతుందని, ప్రయోజనం కలుగుతుందన్నారు. మరోవైపు తెలంగాణలో పలు జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టామని, వాటికి నిధులు అందిస్తున్నామని చెప్పారు. హైవేల నిర్మాణం తో అన్ని రాష్ట్రాలతో తెలంగాణ అనుసంధానం పెరిగిందన్నారు. అయితే గత కొన్నేళ్లుగా అనేక సమస్యల పై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఒక్క సమస్యపైనా ప్రధాని పెదవి విప్పలేదు. పాలమూరు గడ్డ మీదకి వచ్చిన ప్రధాని మోదీ నిజామాబాద్ జిల్లాకి సంబంధించిన పసుపు బోర్డు అంశం ప్రకటించడం హాస్యా స్పదం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం దారుణం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని బీఆర్ఎస్ ఎంపీలు పలుమార్లు పార్లమెంట్‌లో ఆందోళన చేసినా కేంద్రం కనీసం స్పందించలేదు. కర్ణాటక ఎన్నికల సమయంలో మాత్రం అక్కడి అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం మనం మరచిపోలేం. ఎన్నికలు దగ్గర పడుతున్నాయంటే కేంద్రం లోని బిజెపి పార్టీకి గిమ్మిక్కులు గుర్తుకొస్తాయని ప్రధాని ప్రకటనలతో సామాన్యులు కూడా తెలుసు కుంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే విభజన హామీలపై తక్షణమే చర్చ చేసి తెలంగాణకు ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయాల్సి ఉంది. పసుపుబోర్డు ఏర్పాటు, గిరిజన వర్సిటీలకు తక్షణం నిధులు విడుదల చేసి, వాటిని పట్టాలకు ఎక్కించాలి.

## ఎం.బి,బి,ఎస్ సాధించిన ఆణిముత్యం షేక్.సబ్రీన్.

- ప్రజా సేవే లక్ష్యం.



ఎమ్మిగనూరు అక్టోబర్ 2 విభారె న్యూస్.ప్రజలకు సేవ చేసుకోవడమే తన లక్ష్యమని రేషన్ డీలర్ల దంపతుల కుమార్తె షేక్.సబ్రీన్ తెలిపారు.వివరాల్లోకి వెళితే ఎమ్మిగనూరు పట్టణములోని మునెప్ప నగర్ కాలనీకి చెందిన ఎస్.మహబూబ్ బాషా,షహనాజ్ బేగం,దంపతుల కుమార్తె కన్వీనర్ కోటలో (ప్రభుత్వ కోటలోని ఏ క్యాట్లో) ఎం.బి.బి.ఎస్ సీటు సాధించారు. జాతీయస్థాయిలో నీటు 2023-2024 సంవత్సరం గాను ప్రతిభ కనబరిచి తిరుపతిలోని బాలాజీ మెడికల్ కాలేజీ లో ఎం.బి.బి.ఎస్ సీట్ సాధించారు. బీ.సీ.ఈ ముస్లిం మైనారిటీ క్యాటగిరిలో ఎన్, సి ,సి .విభాగంలో సీటు దక్కించుకున్నారు. నీట్ ఎగ్జాంలో456 మార్కులు సాధించి ఎం.బి.బి.ఎస్ సీటును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఇంటర్ బైపీసీలో953/1000 గాను సాధించారు. దీనికి తోడు స్పోర్ట్స్, గేమ్స్, ఎన్.సి.సి కూడా జాతీయస్థాయిలో రాణించారు. వాటి ఫలితమే ఎం.బీ.బీ.ఎస్ సీటు సాధ్యమైందన్నారు. చదువుతోపాటు. ఆయా రంగాల్లో ప్రతిభగనపరచినందుకు ఇది సాధ్యమైందన్నారు. తన తండ్రి, రేషన్ డీలర్ గా ప్రజలకు సేవ అందించడం, తమ బాబాయి రషీద్ అడ్వకేట్ న్యాయపోరాటంలో పేద ప్రజలకు సేవలు అందించడం, నాకు ఆదర్శం అన్నారు. తనకు కూడా ప్రజలకు సేవలు అందించడం కొరకు వైద్య విభాగాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు సేవలు చేసుకునే అదృష్టం దక్కడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మా పిన్ని గారైన సైనస్ బేగం, సచివాలయంలోని వెల్ఫేర్ విభాగంలో వృత్తిరీత్యా సేవలందిస్తున్నారన్నారు. వీరి సలహాలు సూచనలు, నాకు ఎంతగానో స్ఫూర్తినిచ్చాయన్నారు. రేషన్ డీలర్లు అయినటువంటి తమ తల్లిదండ్రుల ప్రోత్సాహం, మేనమామలు మక్బుల్ పాషా, షేక్ హుస్సేన్, అబ్దుల్ సమద్ సలహాలు, సూచనలు నా విజయానికి నాంది పలికింది అన్నారు. అదేవిధంగా కుటుంబీకులు, అవ్వ, తాత, షేక్ బడే బి, షేక్ మాబు సాబ్, పెద్దమ్మ ,పెదనాన్న, సాబెరా బేగం, అహ్మద్ భాషా, మేనత్త ,మామ, ఆర్ .మహబూబ్బి, రస్త సుభాన్, జారుద్దీన్, సమీనా. తమ్ముళ్లు, షేక్ ఎండి కైఫ్, షౌకత్, అన్నయ్యలు: అబ్బాస్, అనుమాలిక్ , చెల్లెలు, ముస్విరా సదాఫ్, తదితరులు అభినందించారు. అదేవిధంగా కాలనీవాసులు, గ్రామస్తులు అభినందించారు.

## ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



మంత్రాలయం, అక్టోబర్,2, (విభారే న్యూస్ ):మంత్రాలయం మండల పరిధిలో పలు నిర్మాణాల్లో ఉన్న ప్రభుత్వ భవనాలు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని వి. తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వ భవనాల నిర్మాణం లో చొరవ తీసుకుని పనులను వేగవంతం గా పూర్తి చేసిన గుత్తేదారుడు జిమ్మి కి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. కల్లుదేవకుంట, మంత్రాలయం లో కూడా నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెవాలన్నారు.

## వైయస్సార్సీపీ డాక్టర్ల విభాగం సంయుక్త కార్యదర్శిగా నబీ రసూల్ ఎంపిక

కోసిగి, అక్టోబర్ 02 (విభారె న్యూస్) వైయస్సార్సీపీ కర్నూలు జిల్లా డాక్టర్ల విభాగం నూతన కమిటీని సియం జగనన్న ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఓ.ఎం.కృష్ణమూర్తితో పాటు 34మందితో కూడిన జిల్లా కమిటీలో సంయుక్త కార్యదర్శిగా కోసిగి మండలం కందుకూరు గ్రామవాసి డాక్టర్ నబీరసూల్ ను ఎంపిక చేస్తూ ప్రకటించారు.ఈసందర్బంగా డాక్టర్ నబీరసూల్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ,యువనేత ధరణీరెడ్డి మండల ఇంచార్జ్ మురళీమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా డాక్టర్ల విభాగం సంయుక్త కార్యదర్శిగా నన్ను ఎంపిక చేయడం శుభపరిణామమని, రానున్న 2024 ఎన్నికల్లో రాంపురం రెడ్డి సోదరుల సలహాలు,సూచనలుతో మండల ఇంచార్జ్ మురళీ మోహన్ రెడ్డి సమన్వయంతో వైకాపా మండల అధ్యక్షులు బెట్టనగౌడ్ తో కలిసి నాలుగోసారి ఎమ్మెల్యేగా శ్రీ బాలనాగిరెడ్డి ని గెలుపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం నబీ రసూల్ ఎమ్మెల్యే శ్రీ వై బాల నాగిరెడ్డి,టిటిడి బోర్డు సభ్యులు శ్రీ వై సీతారామిరెడ్డి, యువనేతలు ధరణీ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, మండల ఇంచార్జ్ మురళీ మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి...



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 2 సోమవారం డోన్ పట్టణం, పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతి సందర్భంగా డోన్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, జేవివి జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ వారి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు, జాతిపిత, అహింసా మార్గంలో స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.వారి నిబద్ధతను కొనియాడుతూ అనేక సత్యాగ్రహాలను నడిపి, దేశం గర్వించదగినట్లు స్వాతంత్ర్యం సంపాదించిన వ్యక్తి అని కొనియాడారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి గారు రైల్వే శాఖ మంత్రి గా పనిచేసిన కాలంలో ప్రమాదవ శాత్తూ రైలు క్రింద పడిపోతే వెంటనే రాజీనామా చేసిన మహనీయుడు అన్నారు. రైతులు, జవాన్లు దేశానికి వెన్నెముక అని తెలుపుతూ జైజవాన్, జైకిసాన్ అని నినదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బివై సుబ్బారాయుడు, లక్ష్మి కాంత రెడ్డి,భాస్కర్ రెడ్డి, రఘునాథ్,బొజ్జన్న, చంద్రమోహన్, ప్రసాద్, పద్మనాభ రెడ్డి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్ధ సేవకు 25 వసంతాలు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 02 విభారె న్యూస్.కే.ఎం. నాగేంద్ర కుమార్ వృత్తి ఉపాధ్యాయుడు.ప్రవృత్తి సామాజిక సేవ.గత 25 సంవత్సరాల నుండి ఆయన చేసిన సామాజిక సేవ ను విభారె జిల్లా ప్రతినిధితో పంచుకున్నారు. వివరాల్లోకి వెళితే నాగేంద్ర కుమార్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ప్రవృత్తి రీత్యా సామాజిక సేవకుడు. ఆయన నిస్వార్థ సేవకు నేటితో 25 వసంతాలు పూర్తి..ఈయన బ్లడ్ గ్రూపు ం- పాజిటివ్...రక్తదానం :-- “” రక్తదానం చేయండి. ప్రాణదాతలు కండి.ఈ సృష్టిలో , నా దృష్టిలో రక్తాదాతలే నిజమైన దేవుళ్ళు “” అని చెప్పిన మెగాస్టార్ చిరంజీవి మాటలను స్ఫూర్తిగా తీసుకుని 1998 అక్టోబరు 2 గాంధీ జయంతి రోజున మిత్రుడు తిరుమల తో కలిసి స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థను స్థాపించడం జరిగింది.. ఆ రోజు నుంచి నేటి వరకు రక్తదానం చేయడంతో పాటు మిత్రులు, యువకులను రక్తదాన మహాయజ్ఞంలో పాలుపంచుకునేలా చేయడం జరిగింది. గాంధీ జయంతి , అంబేద్కర్ జయంతి , స్వామి వివేకానంద జయంతి, వాసవీమాత జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు , నాగేంద్ర కుమార్ స్వయంగా 65 సార్లు రక్తదానం చేయడం జరిగింది.. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రసవించే సమయంలో ,పెద్దలకు ఆపరేషన్ సమయంలో రక్తం అందించడం జరిగింది... ఎమ్మిగనూరు ,ఆదోని , కర్నూలు చుట్టుపక్కల ఎక్కడ రక్తం అవసరమైనా సొంత ఖర్చులతో వెళ్లి రక్తం అందించడం జరిగింది... ముఖ్యంగా డెంగ్యూ జ్వరం తో బాధపడుతున్న వాళ్లకు ప్లేట్లెట్స్ పడిపోతే అర్ధరాత్రి , అపరాత్రి సంబంధం లేకుండా అత్యవసరంగా వారికి ప్లేట్లెట్స్ అందించడం జరిగింది.. మిత్రులతో కూడా ఇప్పించడం జరిగింది.. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఒకసారి రక్తదానం చేస్తే ఓ. డి. సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇన్ని సంవత్సరాలలో అన్నిసార్లు రక్తదానం చేసిన ఒక్కసారి కూడా ఓ.డి. సౌకర్యాన్ని ఉపయోగించుకోలేదు."""" పచ్చదనం - చల్లదనం “""" సేవ్ ఎర్త్ “ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు అయిన నాగేంద్ర కుమార్ తాను ఉపాధ్యాయుడుగా బాధ్యతలు చేపట్టిన 2000 సంవత్సరం నుంచి తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో ,ప్రతి సంవత్సరం విద్యార్థులతో మొక్కలు నాటించడం, వాటిని పరిరక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి పెంపకం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.. సేవ్ ఎర్త్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తు లో మరెన్నో మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని నాగేంద్ర కుమార్ తెలియజేశారు..ఈయన సేవలను గుర్తించి గత సంవత్సరం వాసవిసేవా సమితి జాతీయ గౌరవ అధ్యక్షుడు టి.జి. వెంకటేష్ ,అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి “ వాసవి సేవా రత్న “ బిరుదును నాగేంద్ర కుమార్ కు ప్రధానం చేయడం జరిగింది."""" యువతకు చేయూత “” వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుపేద , నిరుద్యోగ యువకులకు ఆర్థిక సహాయం అందించడం.. బి. ఎన్. ఆర్ బి.,ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి.,వంటి పోటీపరీక్షలకు హాజరయ్యే 30 మంది విద్యార్థులు కు ఉచితంగా స్టడీమెటీరియల్ ను అందించడం జరిగింది.. అమ్మవారి దయతో, కుటుంబ సభ్యుల సహకారంతో ఇంకో 25 సంవత్సరాలు ఇలాగే సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ఉందని నాగేంద్ర కుమార్ తెలియజేశారు.

### మహిళా సమైక్యమహాసభలు కరపత్రాలు విడుదల....

విభారే న్యూస్ డోన్ ప్రతినిధి :- అక్టోబర్ 2 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమాఖ్య మహాసభల జయప్రదానికై సోమవారం డోన్ పట్టణంలోని నక్కి రామన్న భవనము నందు నవంబర్ 17, 18, 19 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని అధ్యక్షురాలు నక్కి బాలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ, నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మీదేవి, డోన్ నియోజకవర్గం అధ్యక్షురాలు దేవమణి లు కరపత్రాలను విడుదల చేయడమైనది.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు తహాశీల్దారు కార్యాలయంలో



పెద్దకడబూరు అక్టోబరు 02 ( విభారె న్యూస్) పెద్దకడబూరు గ్రామంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వో నరసప్ప ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి మాజీ వీఆర్వో రామలింగారెడ్డి పూలమాలలు వేసి, కొబ్బరి కాయ కొట్టి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా అడుగులు వేయడానికి అందరూ పాటుపడాలని హితవు పలికారు.

## వృద్ధులకు, గర్భిణీలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ....

**ఫోటో వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ**

విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా డోన్ పట్టణానికి చెందిన వీడియో,ఫోటోగ్రాఫర్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు,వైయస్సార్ నగర్ లో ఉన్న హోసన్నా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫోటో వీడియో గ్రాఫర్ల ప్రెసిడెంట్ శాంతి రాజు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు జాతిపిత అహింసా మార్గంలో స్వతంత్రం సంపాదించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని మహాత్మా గాంధీ యొక్క నిబద్ధతను కొనియాడుతూ అనేక సత్యాగ్రహాలను నడిపి దేశం గర్వించదగినట్లు



స్వతంత్రం సంపాదించిన వ్యక్తి మహాత్మా గాంధీ అని ఆయన జయంతి సందర్భంగా ఈరోజు మా ఫోటో వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో బ్రెడ్లు పండ్లు పేదలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు ప్రెసిడెంట్ శాంతిరాజు,వైస్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి,ట్రెజరర్ హరీష్, సెక్రటరీ రాయల్ రవి జాయింట్, సెక్రెటరీ జయరాం,డోన్ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్లు హలో జూమ్ ల్యాబ్ ఇంతియాజ్,పురుషోత్తం, జలదుర్గం పురుషోత్తం,రమణ(బాబు),వెంకటేష్,శ్యామ్, వెంకట్నాంపల్లి సూరి,శ్యామ్,పాల మధు,గురు,మహేంద్ర,ఇతర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలో నడవాలి - - జిల్లా ఎస్పీ .



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 02 :- నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు 154వ గాంధీ జయంతి వేడుకలను నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అహింసా మార్గంలో సత్యాగ్రహమే ఆయుధంగా పోరాడి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన జాతిపిత మహాత్మా గాంధీ అని, గాంధీజీ మార్గం అన్ని తరాలకు ఆదర్శప్రాయం అని, సమాజంలో శాంతియుత స్థాపనకు మహాత్ముడు చూపిన అహింసా మార్గం, సెక్యులరిజం అన్నవి ప్రతీ ఒక్కరూ ఆచరించాల్సిన మార్గాలన్నారు. "సమాజంలో ఏ మార్పునైతే మనము కోరుకొంటున్నామో అటువంటి మార్పు ముందుగా మనతోనే ప్రారంభం కావాలని" మహాత్ముడి భోదనలను ప్రతీ ఒక్కరూ ఆచరించాలన్నారు. సమాజంలో శాంతిని ఎల్లప్పుడూ కోరుకొనే పోలీసుశాఖ మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి మార్గంలోనే పయనించి, ప్రజల్లో మార్పును తీసుకొని రావాలన్నారు. సమాజంలో అందరిని మంచి పౌరులుగా మనము మార్చ లేకపోయినా, కొద్ది మందినైనా హింసా ప్రవృత్తి నుండి దూరం చేసి, వారిని అహింసా మార్గంలో పయనించే విధంగా పోలీసు ఉద్యోగులు తమవంతు కృషి చేయాలన్నారు. మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడిచి, నిజాయితీతో, దేశం పట్ల గౌరవం, భక్తి కలిగి, శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చెయ్యాలన్నారు. అసాంఘిత కార్యకలాపాల వైపు యువత ఆకర్షితులైతే, వారికి కౌన్సిలింగు నిర్వహించి, వారిని సక్రమమైన మార్గంలో నడిచే విధంగా పెద్దలు మార్గ నిర్దేశం చేయాలన్నారు. హింసాత్మక సంఘటనలు నుండి యువత ప్రేరణ పొందవద్దని, ప్రతీ ఒక్కరూ గాంధీజీ చూపిన అహింసా మార్గంలో నడవాలని, పోలీసులకు సహకరించాలని యువతకు, ప్రజలకు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు , అడిషనల్ ఎస్పీ చంద్రబాబు , డీఎస్పీ రంగముని స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ . సంతోష్ , రిసర్వ్ ఇన్స్పెక్టర్స్ జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతభూమి తలరాతను మార్చిన మహోన్నతుడు మన మహాత్మ గాంధి.

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యం సుధాకర్ బాబు.**



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 విభారె న్యూస్.భారతభూమి తలరాతను మార్చిన మహోన్నతుడు మన మహాత్మ గాంధి గారని అని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలు జీవితం అనుభవించి మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన దేశనాయకులే మనకు ఆదర్శమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎంసుధాకర్ బాబు వారి సేవలను కొనియాడారు. ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జాతిపిత మహాత్మాగాంధీ గారి 154వ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి 119 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యకర్తల సమావేశంలో వారు చేసిన సేవలను కొనియాడారు.సుధాకర్ బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు భారతభూమి తలరాతను మార్చిన విధాత అని ఎలాంటి పదవులు కోరని పావన మూర్తి భారత ప్రజల హృదయాలు ఏలిన చక్రవర్తి యావత్ భారతాన్ని ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సిద్ధించడంలో కీలకపాత్ర పోషించి దేశంపై చెరగని ముద్రవేశారని ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేసుకున్నారని సుధాకర్ బాబు ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. అలాగే మాజీ భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే, హోం శాఖ మంత్రిగా పని చేశారని అనంతరం నెహ్రూ సాన్నిహిత్యంతో ప్రధానమంత్రి కాగలిగారని ఆయన సేవలను కొనియాడారు.ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నందలి మహాత్మాగాంధీ గారి, లాల్ బహదూర్ శాస్త్రి గారి చిత్రపటములకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కు నందలి మహాత్మాగాంధి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న మంత్రాలయం ఇన్చార్జ్ కె బాబురావు కోడుమూరు ఇంచార్జ్ దామోదరం రాధాకృష్ణ డిసిసి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కాసిం వలి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు అమరేంద్ర రెడ్డి మైనారిటీ సేల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యూ సత్యరాజు సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకట సుజాత సిటీ అధ్యక్షులు పి రాధిక డిసిసి కార్యదర్శులు లాజరస్,ఎజాస్ కాంగ్రెస్ నాయకులు ఉండవల్లి వెంకటన్న నాగశేష విక్టర్ బి సుబ్రహ్మణ్యం శివానంద్ వశీ భాష మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాద్రి ఐఎన్టియుసి నాయకులు ఆనందం ఆశీర్వాదం మద్దిలేటి బిటి స్వామి మహిళా కాంగ్రెస్ నాయకులు కే వి లక్ష్మి ఎల్లమ్మ మద్దమ్మ అయ్యమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# చంద్రబాబు దీక్షకు కార్యకర్తల సంఘీభావం.





ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 2 విభారె న్యూస్:-తన అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజమండ్రి జైల్లో చంద్రబాబునాయుడు చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన దీక్షలు చేపట్టారు. సోమవారం స్థానిక కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెదేపా నాయకులు కదిరికోట ఆదెన్న, అల్తాఫ్, ఆంజనేయులు తదితరులు దీక్ష చేపట్టారు. మొదట మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని, అక్రమ ఆస్తుల కేసులో 16 నెలలు జైలు జీవితం గడిపిన తన కంటిన మరకలను చంద్రబాబుకు అంటించే ప్రయత్నం జగన్ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కందనాతి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు శంకరన్న, మైనారిటీ నాయకులు జబ్బర్, అజ్గర్వల్లి భాష, ఎస్సి సెల్ నాయకులు రోజా ఆర్ట్ హుసేని, దర్జీ మోషన్న, సల్మాన్, ఏసన్న, జైపాల్, మహిళా నాయకురాలు గోకారమ్మ ఇతరులు పాల్గొన్నారు.

# బాబు తప్పు చేయనప్పుడు భయమెందుకు



**- గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా జగన్ పాలన.**

**- గ్రామంలోనే అన్ని రకాల సేవలు అందుబాటులోకి.**

**- నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం.**

**- ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి .**



మంత్రాలయం అక్టోబర్,2, (విభారే న్యూస్ ):చంద్రబాబు నాయుడు అవినీతి కి పాల్పడనప్పుడు భయమెందుకని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం మండల పరిధిలోని వి. తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ వార్డు సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు అదే గ్రామంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు జానయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంతకు ముందు బూదూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ వార్డు సచివాలయ భవనం ను టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి అన్న గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ హయాంలో అభివృద్ధి పేరుతో అవినీతి పాల్పడ్డారని మండిపడ్డారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా జగన్ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. గ్రామాల్లోనే ప్రజలకు అవసరమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం, ఆర్బీకే, హెల్త్ సెంటర్లను అందుబాటులోకి తెవడం జరిగిందని వివరించారు. నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా నాలుగేళ్ల పాలన లో వీలైనంత వరకు మంచి చేశామని మిగతాది కూడా త్వరలోనే పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. ఒక్క వేళ ఎన్నికల సమయం నాటికి పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను మరలా అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో కూడా సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేయాలని, నాల్గవ సారీ మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యే కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, తహసీల్దార్ చంద్ర శేఖర్, ఎంపిడిఓ మణిమంజరి, ఈవోపీఆర్డి ప్రభావతి, మండల విద్యాధికారి మోహనుద్దీన్, ఏడీఏ మహ్మద్ ఖాద్రీ, ఏఈవో నరసింహ, రేఖా మాధురి, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ చిన్నన్న తదితరులు ఉన్నారు.

# సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు.

ఎమ్మిగనూరు అక్టోబర్ 02 విభారె న్యూస్. మండల పరిధిలోని గువ్వలదొడ్డి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల యందు గాంధీ జయంతి పురస్కరించుకొని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కన్వీనర్ కర్నూలు జిల్లా కన్వీనర్ డాక్టర్ లింగన్న ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ గాంధీజీ పటానికి పూలమాలవేసి. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ ఈయన మన స్వాతంత్ర్యం కోసం సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాలు నిర్వహించి ఎన్నో సార్లు జైలుకు వెళ్లారని ఎన్నో త్యాగాలు ఉ ద్యమాలు చేశాడని కన్వీనర్ అన్నారు. అదేవిధంగా స్వతంత్ర సమరయోధుడు మన గాంధీజీ అని ఈయన ప్రపంచంలో నువ్వు చూడాలనుకుంటున్న మార్పు మొదట నీతో మొదలు కానీ అన్నారని కన్వీనర్ గాంధీజీ విన్యాసాన్ని పూర్తిగా విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ జయంతి సందర్భంగా విద్యార్థినీలు కే లావణ్య ఈ క్రాంతిక గాంధీ జయంతి పురస్కరించుకొని మాట్లాడినందుకు కన్వీనర్ విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# మహాత్మా గాంధీకి ఘన నివాళి



ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 2 విభారె న్యూస్:-మహాత్మా గాంధీ 154వ జయంతిని స్థానిక వైసీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో చూడాలనుకున్న మార్పు తనతోనే మొదలు పెట్టాలని మహాత్మా గాంధీ చెప్పారని, తన వంతు ప్రయత్నం మొదలుపెడితేనే మార్పు మొదలవుతుందన్నారు. స్నేహం, త్యాగం, సమభావనలే విలువైనవని, ఆ విలువలే మనుషుల్ని మహనీయులుగా మారుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘు వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ఆర్యవైశ్య,ఆవోపా, మండల సోషల్ మీడియా సభ్యులు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 2 విభారె న్యూస్.మహాత్మా గాంధీ 154 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మహాత్మా గాంధీ సర్కిల్ లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘునీ, ఆవోపా సంఘం, మండల ఆర్యవైశ్య సంఘము, ఆర్యవైశ్య సోషల్ మీడియా సంఘాల సభ్యులు మహాత్మా గాంధీ విగ్రహానికి ఉదయాన్నే స్థానిక గీతా మందిర్ నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరము దేశ స్వాతంత్రము కొరకు ప్రాణాలు అర్పించిన మహాత్మా గాంధీని వారు కొనియాడారు. ఈ కార్యక్రమమునకు ఆర్యవైశ్య సోషల్ మీడియా అధ్యక్షులు గ్రంథే వెంకటగిరి డీఎస్పీ సీతారామయ్యను ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. డీఎస్పీ సీతారామయ్య మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కొరకు మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ని కొనియాడారు.

# మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కలెక్టర్"

విభారె న్యూస్ మా ప్రతినిధి అక్టోబర్ 02 :- జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి తదితరులు ఉన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీ గారి మార్గంలో నడవాలని సూచించారు.



# ఆశా వర్కర్ల పారితోషికాలను రు.18,000 లకు పెంచాలి.



అలంపూర్ (కర్నూల్ ) అక్టోబర్ 02 విభారె న్యూస్.సోమవారం రోజు గాంధీ జయంతి ను పురస్కరించుకొని ఆశా వర్కర్లకు పారితోషకాలను రూ,18000/-లకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలి ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈరోజు తహసిల్దార్ కార్యాలయం నుండి మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ ర్యాలీగా వెళ్లి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని నినాదాలతో మహాత్మా గాంధీ ఈ గ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది సిఐటియు మండల కార్యదర్శి మాట్లాడుతూ యం వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారు. రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం,బిపి.షుగర్స్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు వీటితో పాటు గర్భిని స్త్రీలకు బాలింతలు చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారు కరోనా మహమారి కాలంలో కరోనాను నియంత్రించడం ఆశ వర్కర్లు కీలక పాత్ర పోషించారు డబ్ల్యూ హెచ్ ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది ఇన్ని పనులు నిర్వహిస్తున్న పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశలకు నేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకపోవడం వలన ఆశ వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారు. అని అన్నాడు పాల్గొన్నవారు ఆశా వర్కర్లు రాజమ్మ అమ్ములమ్మ మదనమ్మ బీసమ్మ శారద పుష్పావతి వెంకటేశ్వరమ్మ వరలక్ష్మి భాగ్యమ్మ జ్యోతి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# డోన్ లో సత్యమేవ జయతే దీక్ష కార్యక్రమం...

## గాంధీ,శాస్త్రి చిత్రపటాలకు నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ.

- గాంధీ అహింసా మర్గాన్ని, ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి.. జిల్లా ఎస్పీ.



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 విభారె న్యూస్.జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ,లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ మాట్లాడుతూ.. .మహాత్మ గాంధి ఆశయాలకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు. అహింసా మర్గంలో నడిచి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కుటుంబాలకు,పిల్లలకు గాంధిజీ అహింసా మార్గాలు,సిధ్దాంతాల గురించి తెలియజేయాలన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. కష్టపడే మనస్తతత్వం గురించి తెలియజేయాలన్నారు. ఇబ్బందులు,సమస్యలు వస్తే ఎదుర్కోవాలన్నారు. కుటుంబం,పిల్లల గురించి కూడా ఆలోచించాలన్నారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలుంటే జిల్లా ఎస్పీకి నేరుగా వచ్చి తెలియజేయవచ్చున్నారు. ఖచ్చితంగా ఆ సమస్యలను పరిగణలోనికి తీసుకుని పరిష్కరిస్తామన్నారు. సిబ్బంది సంక్షేమం కోసం ఏల్లప్పుడు కృషి చేస్తామన్నారు.అందరూ కుటుంబాలతో సంతోషంగా జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, సిఐలు ప్రసాద్,శ్రీనివాస రెడ్డి, అబ్దుల్ గౌస్, రామయ్యనాయుడు, జాన్సన్,ఆర్ ఐ రమణ ఉన్నారు.

## నేడు సుబ్రమణ్య స్వామికి విశేష పూజలు.



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 విభారె న్యూస్. నేడు (మంగళవారం) కృత్తిక నక్షత్రము కలసి ఉన్నందున శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేషమైన రోజు.చాలా యోగ దాయకమైన రోజు.ఈరోజు స్వామి వారిని పూజిస్తే సకల దోషాలు తొలగుతాయి. ఆరోగ్య సమస్య లు, కుజ దోషాలు, వివాహ సమస్యలు, సంతాన సమస్యలు కాలసర్ప దోషాలు తొలగి పోతాయి.సాయంత్రం కృత్తిక నక్షత్రం ఉన్నందున స్వామి వారికి కళ్యాణం జరుగుతుంది..అత్యంత విశేషమైన రోజు.భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని స్వామి కృప కు పాత్రులు కాగలరని కోరుతున్నాము..కావడి సేవ -250అభిషేకం -200సుబ్రహ్మణ్య హోమం -3500.కళ్యాణం -2,500వివరాములకు సంప్రదించాల్సిన వారు శ్రీధర్ శర్మ -7995202082.దేవాలయం ఫోన్ పే గూగుల్ పే:8896123777.

## టెక్నికల్ అసిస్టెంట్ కే.సులోచనకు ఉత్తమ అవార్డు.

ఎమ్మిగనూరు అక్టోబర్ 2 విభారె న్యూస్.మండలంలో టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కే.సులోచనకు ఉత్తమ అవార్డు లభించింది. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సృజన టిఏ సులోచనకు ఉత్తమ అవార్డును అందజేశారు. ఉత్తమ అవార్డు అందుకున్న సులోచనను ఎంపీడీవో బంగారమ్మ, ఏపీవో విజయ మోహన్, ఎన్ఆర్ఈ జివిఎస్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సులోచనను అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న సులోచన మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించినప్పుడే అధికారులకు గుర్తింపు లభిస్తుందన్నారు.





విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 2 సోమవారం రోజు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కి మద్దతుగా నారా భువనేశ్వరి చేపడుతున్న సత్యమేవ జయతేదీక్ష చేపట్టిన సందర్భంగా డోన్ పట్టణంలో కూడా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి సతీమణి మల్లీశ్వరమ్మ, ఆధ్వర్యంలో సత్యమేవ జయతే దీక్ష కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ దీక్ష కార్యక్రమంలో ముఖ్య నాయకులు జంటలుగా పాల్గొన్నారు.అదేవిధంగా టిడిపి నాయకులు గాంధీ గారి చిత్ర పటాన్నికి పూల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ... ఈ రోజు సత్యమేవ జయతేదీక్ష కార్యక్రమం శాంతియుత పోరాటానికి ప్రతీక ఆయన గాంధీ జయంతి సందర్భంగా చెప్పడం జరిగిందని. ఈ వైసిపి దుర్మార్గమైన పాలనలో రాష్ట్ర ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారని. కేవలం జగన్ రెడ్డి అవినీతి పరుడనీ ఆ మచ్చను నారా చంద్రబాబు నాయుడు పై మచ్చవేయాలనీ దురుద్దేశం తోనే ఇలాంటి అక్రమ అరెస్ట్ లకు పాల్పడుతున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు సభలతో, రోడ్ షోలలో నారా చంద్రబాబు

### 20వ రోజు న సత్యమేవ జయతేదీక్షలో జంటలుగా పాల్గొన్న టిడిపి నాయకులు.. ఓటమి భయంతోనే అక్రమ అరెస్టులు చేపడుతున్నారు.... సుబ్బారెడ్డి



నాయుడు ఎండ గడుతున్నారని , జగన్ ఓటమి భయంతో ఇలాంటి అక్రమ అరెస్ట్ లకు పాల్పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో దీక్షలో కూర్చున్నా వారు:రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ,మాజి జెడ్పీటీసీ పద్మావతమ్మ, కటారుకొండ మర్రి శ్రీరాములుసతీమణి రామాంజినమ్మ ,డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, లక్ష్మీపార్వతమ్మ , బేతంచేర్ల మండలం టిడిపి అధ్యక్షులు ఉన్నాం ఎల్లనాగయ్య, చిన్నమ్మ,నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, క్రిష్ణ వేణి,తిరుమలేష్ చౌదరి, ఉమ, బేతంచేర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, జోష్నా,క్లస్టర్ ఇంచార్జ్ బుగ్గనపల్లె రమేష్, రమాదేవి, అడ్వకేట్ క్రిష్ణప్రసాద్, లావణ్య,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ క్రిష్టియన్ సెల్ కమిటీ నాయకులు



మేకల నాగరాజు, నీతమ్మ ,యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, జయ్యమ్మ, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, అశ్విని,కనపకుంట మధుసూదన్ రెడ్డి, లక్ష్మీదేవి, కనపకుంట గోవిందరెడ్డి, జయలక్ష్మి, కౌన్సిలర్ అంజి,గ్రీష్మ, నంద్యాల మధు, కౌన్సిలర్ నంద్యాల కుమారి, రఘు, గీత, నాగేశ్వరరెడ్డి, వసుంధరఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు వారు: డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు గారి, సీనియర్ టిడిపి నాయకులు ఆర్.ఈ.నాగరాజు, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, అడ్వకేట్ హారుణ్, తిమ్మయ్య యాదవ్,అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్, అడ్వకేట్ మధుసూదన్ గౌడ్, సీనియర్ టిడిపి నాయకులు ఉన్నాం చంద్రశేఖర్, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, జిల్లా టిడిపి టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించిన డి.పెద్దిరాజు.



శ్రీశైలం అక్టోబర్ 02 విభారె న్యూస్.సోమవారం దేవస్థాన పరిపాలనా కార్యాలయములో గాంధీజయంతి కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు,పలువురు అధికారులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి అనే ఆయుధాలతోనే జాతిపిత మహాత్మగాంధీ స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపారన్నారు. వాక్సత్యమే. కాకుండా హృదయగత భావనలు కూడా సత్యసమ్మతం కావాలని గాంధీజీ ప్రబోధించారన్నారు. అదేవిధంగా మన స్వభావం వినమ్రంగా ఉండాలని కూడా గాంధీజీ ప్రభోధించారన్నారు. తన సిద్ధాంతాలతో గాంధీమహాత్ముడు ప్రతి భారతీయుని హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. గాంధీ మార్గం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు.ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, సహాయ కమిషనర్ హెచ్. జి. వెంకటేష్, పలువురు పర్యవేక్షకులు, ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ( ఐ /సి ) పి.వి. సుబ్బారెడ్డి, పలువురు అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## "నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి



విభారె న్యూస్ మా ప్రతినిధి అక్టోబర్ 02:- ,అంధ్ర రైతు సంఘం నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక జిల్లా సిపిఐ కార్యాలయంలో సోమవారం రైతు సంఘం జిల్లా కన్వీనర్ నారాయణ గారి అధ్యక్షతనతో జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి ప్రసాద్ సిపిఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె వి ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నంద్యాల జిల్లాలో నెలకొన్నటువంటి కరువు సమస్యల పైన అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే కాకుండా ప్రాజెక్టుల కనీస నిర్వహణ కూడా చేయలేని దుర్భర పరిస్థితుల్లో రాయలసీమ రైతాంగాన్ని మోసం చేస్తున్నదని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను నాశనం చేస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం గంగిరెద్దుల తలాడిస్తోందని, రైతుల నష్టాల బారిన పడుతుంటే కనీస కార్యాచరణకు కూడా ప్రభుత్వాలు ముందుకు రావడం లేదన్నారు. రైతు భరోసా కాకుండా ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా ఎకరానికి పదివేల రూపాయలు ఇవ్వాలని నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే 90 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలని కల్తీ లేని ఎరువు పురుగుమందులను రైతులకు అందేలా చూడాలని మరి ముఖ్యంగా నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి గుండ్రేవుల సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులకు నీళు అయినా ఇవ్వండి లేదా నష్టపరిహారం అయినా ఇవ్వండి అంతేకాకుండా నంద్యాల జిల్లాను పూర్తిగా కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు రైతులకు నీళ్లు అయినా ఇవ్వండి లేదా నష్టపరిహారమైన ఇచ్చి రైతులను ఆదుకోవాలని మో అందులో భాగంగా నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఈనెల 9వ తేదీ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని గ్రామ సచివాలయ కేంద్రాల దగ్గర ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే భాస్కర్ వైద్య సంఘం జిల్లా కో కన్వీనర్ సోమన్న సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు వివిధ మండలాల నుంచి వచ్చిన రైతు సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో రాముడుఆ సుంకన్న మురళి ఇమ్రాన్ సంజీవరావు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## రావి ఆకుపై గాంధీ, శాస్త్రీల చిత్రాలను చిత్రీకరించిన చిత్రకారుడు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 2 విభారె న్యూస్. స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ, భారతదేశ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మహనీయుల జయంతిలు అక్టోబర్ 2వ తేదీ న ఒకే రోజు కావడంతో స్థానిక పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన కదిరి కోట అశోక్ రావి ఆకుపై గాంధీజీ, శాస్త్రి ల చిత్రాలను చిత్రీకరించారు. గతంలో కూడా చింత పిచ్చ, బియ్యపు గింజ, అగ్గిపెట్టె, గోరు వంటి

వాటిపై ఎందరో మహనీయుల చిత్రాలను పెయింటింగ్ తో చిత్రించి తన కళలను సమాజానికి ప్రదర్శించారు. ప్రతి ఏటా అశోక్ తన నైపుణ్యాన్ని వెలికి తీసి ఈ ఏడాది గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా వారి చిత్రాలను రావి ఆకుపై చిత్రీకరించి అందరినీ అబ్బురపరిచారు. దీంతో అశోక్ ను పలువురు అధికారులు, నాయకులు ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు.

## "గాంధీ మహాత్మునికి వినతిపత్రం"




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 02 :- అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా "సేవ్ జర్నలిజం డే" ను పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు లు ఎపి యు డబ్ల్యుజే ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు శ్యామ్ సుందర్ లాల్, జనార్ధన్ రెడ్డి, చలంబాబు, మధు లు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అక్రెడిటేషన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులివ్వాలని, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కోసం ప్రత్యేక పథకం తీసుకు రావాలని కోరారు ,కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం అమలు చేయాలని, జర్నలిస్టులపై పలు జిల్లాల్లో దాడులు జరిగాయని, పైగా జర్నలిస్టులపై అక్రమకేసులు బనాయించారని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేకచట్టం చేయాలని, గతఏడాది కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు రైల్వేలో గతంలో ఉన్న ప్రయాణరాయితీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## "అధికారులు ఐదు చోట్ల శ్రమదానం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 2 :-. అక్టోబర్ రెండవ తేది గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హి సేవ ఏక్తారీక్, ఏకగంట, ఎక్సాథ్ కార్యక్రమం కింద జిల్లాలోని కొన్నిబ్యాంకుల అధికారులు నంద్యాల పట్టణంలోని 5 వేర్వేరు ప్రదేశాల్లో శ్రమదానం చేసి పారిశుద్ధ చర్యలు చేపట్టారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం. రవీందర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, ఎస్బిఐ, ఎపిజిబి, సెర్ప్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, యుబిఐ, ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ మరియు ఇతర బ్యాంకుల స్థానిక బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190